క్లుప్తంగా

ఆలయ అభివృద్ధికి విరాళం



చెక్కు అందజేస్తున్న రఘునాథ్‌యాదవ్

షాద్‌నగర్: ఫరూఖ్‌నగర్‌లోని వేంకటేశ్వరస్వామి దేవాలయం అభివృద్ధికి పట్టణ మాజీ వార్డు సభ్యుడు రఘునాథ్ యాదవ్ విరాళం అందజేశారు. ఆదివారం రూ.51వేల చెక్కును మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలుకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు ఒగ్గుకిషోర్, నాయకులు దామోదర్‌రెడ్డి, స్వాతి శివ, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తె, మెట్టెలు అంతజేత



పుస్తె,మెట్టెలు అందజేస్తున్నస్వప్న

మొయినాబాద్‌రూరల్: పేదలను ఆదుకోవడంలో తమవంతు బాధ్యతగా ముందుకు రావాలని నక్కలపల్లి సర్పంచ్ స్వప్న అన్నారు. ఆదివారం మండలంలోని నక్కలపల్లిలో పేదింటి వివాహానికి కావాల్సిన మెట్టెలు సర్పంచ్ స్వప్న అందజేశారు. సునిగంటి పెంటయ్య, సుజాత ల కుమారుడు హరీశ్ పెండ్లికి ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకుడు అంజయ్యగౌడ్, మహిళా సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎండిపోతున్న వేపచెట్లు



ఎండిపోయిన వేపచెట్టు కొమ్మలు

మొయినాబాద్‌రూరల్: గ్రామాలలో వేప చెట్టు అంటే పోచమ్మ తల్లితో సమానంగా ప్రజలు పూజిస్తారు. అలాంటి వేపచెట్లు ప్రస్తుతం ఎండిపోతున్నాయి. సమృద్ధిగా వర్షాలు కురిసినా వాతావరణ పరిస్థితుల లోపంతో వేపచెట్లు ఎండిపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. కరోనా తరువాత ముచ్చటగా మూడవసారి వేపచెట్లు ఎండిపోవడం జరుగుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. వేపచెట్లకు ఎలాంటితెగుళ్లు వచ్చాయో కానీ వాటిని శాస్త్రవేత్తలు గుర్తించి దైవంగా భావించే ఈ వేప చెట్లను కాపాడాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలు

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్

షాబాద్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని నాగర్‌కుంటలో సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఐటీయూ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ దేశంలో అతి పెద్ద కార్మిక సంఘంగా ఎదిగిందన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, మిషన్ భగీరథ కాంట్రాక్ట్, ఔట్ స్పోరింగ్ కార్మికులు కంపెనీల్లో పని చేస్తున్న వారి సమస్యలపై అనునిత్యం అనేక పోరాటలు చేస్తుమన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు కొమ్ము కాస్తూ కార్మిక వ్యతిరేకిగా మారిందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు మామిడిపల్లి నరసింహ, గ్రామ పంచాయతీ యూనియన్ మండల ఉపాధ్యక్షుడు సత్తయ్య, సీఐటీయూ మండల మహిళ అధ్యక్షురాలు కవిత, నాయకులు మల్లయ్య, రాంచంద్రయ్య, యువకులు సురేందర్, మహేందర్ తదితరులున్నారు.

వైవీ సుబ్బారెడ్డిని కలిసిన ప్రతాప్‌రెడ్డి



చేవెళ్ల: టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని, టీటీడీ హైదరాబాద్ లోకల్ అడ్వైజర్ బోర్డు మెంబర్ కేసారం ప్రతాప్‌రెడ్డి ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. టీటీడీ బోర్డులో తెలంగాణ నుంచి చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి సతీమణి గడ్డం సీతారెడ్డికి అవకాశం కల్పించారని తనకు టీటీడీ హైదరాబాద్‌లో లోకల్ అడ్వైజర్ బోర్డులో మరోసారి ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించనున్నట్లు తెలిపారన్నారు. తనకు మళ్లీ అవకాశం కల్పిస్తానని హామీ ఇవ్వటం ఎంతో సంతోషంగా ఉందని ఇది తిరుమల వెంకటేశ్వరస్వామి ఆశీర్వాదంగా భావిస్తానని చెప్పారు.

ఉపాధితో ఉద్యానం

- ఉపాధిహామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకం
- ఉచితంగా మొక్కలు, సబ్సిడీపై డ్రిప్ ఏర్పాటు
- సన్న, చిన్నకారు రైతులకు ప్రయోజనం
- జిల్లాలో 35వేల ఎకరాల్లో ఉద్యాన వనం సాగు

షాబాద్: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద పండ్ల తోటల సాగుకు ప్రోత్సాహం అందించా లని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం కింద పండ్ల తోటలు సాగు చేసే రైతులకు ఐదు ఎకరాల వరకు ఉచితంగా డ్రిప్, మొక్కలు అందించడంతో పాటు, మూడేళ్ల పాటు మొక్కల నిర్వహణకు ఆర్థిక ప్రోత్సాహం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంతో సన్న, చిన్నకారు రైతులకు ప్రయోజనం చేకూరనుంది.

జిల్లాలో పండ్ల తోటలు సాగు ఇలా...

ప్రస్తుతం జిల్లాలో 35వేల ఎకరాల్లో పండ్ల తోటలు సాగులో ఉన్నాయి. ఇందులో ఎక్కువగా మామిడి, జామ, సపోటా, డ్రాగన్ ఫ్రూట్, బొప్పాయి, తోటలు ఉండగా, నిమ్మ, దానిమ్మ, తోటలు సైతం ఉన్నాయి. సీజనల్‌గా పండ్లకు మార్కెట్‌లో ఎల్లప్పుడూ మంచి ధరలు లభిస్తుంటాయి. రైతులు పండ్ల తోటల పెంపకంపై దృష్టి సారిస్తున్నారు. అధికారులు సైతం ఏటా రైతులను ప్రోత్సహిస్తున్నారు. జిల్లాలో మల్బరీ తోటల సాగు, పట్టు పురుగుల పెంపకం ఆశించిన స్థాయిలో జరుగుతోంది.

నేలలు అనుకూలం...

పండ్ల తోటలకు జిల్లాలో అనువైన పరిస్థితులు ఉన్నాయి. పండ్ల తోటలకు ఎర్రటి, ఇసుకతో కూడిన ఎర్రని, బంద్రుతో కూడిన ఎర్రని నేలలు ఉండాలి. జిల్లాలో ఇలాంటి నేలల శాతమే ఎక్కువగా ఉంది. సాగు నీటి విషయానికి వస్తే బోర్లు, బావుల్లో నీరు పుష్కలంగా ఉంది.

లక్ష్యంగా.. 2వేల ఎకరాలు...

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉద్యాన పంటల సాగు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాకు సంబంధించిన 1190 ఎకరాల్లో బత్తాయి, మామిడి, నిమ్మ, జామ, సీతాఫలం తదితర రకాల పండ్ల, మునగ తోటలు సాగులో ఉన్నాయి. సాగు చేపట్టే సన్న, చిన్న కారు రైతులు జాబ్‌కార్డు కల్గి ఉండాలి. ఐదు ఎకరాల వరకు అవకాశం ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ రైతులందరూ అర్హులే. ఉపాధి, ద్వారా గుంతలు తీయడం, మొక్కలు నాటడం చేస్తారు. సబ్సిడీపై డ్రిప్ సౌకర్యం కల్పిస్తారు. బతికిన ప్రతి మొక్కకు నెలకు రూ.10 చొప్పున మూడేళ్లపాటు నిర్వహణ ఖర్చు ఇస్తారు. ఫర్టిలైజర్, ఇతర పురుగుల మందుల కోసం ప్రతి మొక్కకు రూ.50 చొప్పున ఏడాదిలో రెండు సార్లు చెల్లిస్తారు.



షాబాద్‌లోని మామిడి తోటను పరిశీలిస్తున్న జిల్లా ఉద్యానశాఖ అధికారి

ప్రయోజనం...

ఉపాధి హామీ ద్వారా ఉద్యాన పంటలు సాగు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించడం వల్ల సన్న, చిన్నకారు రైతులకు ప్రయోజనం కల్గనుంది. చాలా మంది రైతులకు పండ్లతోటలు సాగు చేయాలని ఉన్నా ఆర్థిక పరమైన కారణలతో వెనకడుగు వేస్తున్నారు. ఇప్పుడు ఉపాధి ద్వారా గుంతలు తవ్వడం మొదలుకొని, మొక్కల నిర్వహణ, ఫర్టిలైజర్, పురుగుల మందులకు డబ్బులు చెల్లించడం వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం కల్గనుంది.

రైతుల నుంచి దరఖాస్తులు...

ఆసక్తి గల రైతుల నుంచి జిల్లా ఉద్యానశాఖ కార్యాలయంలో ఆశాఖ అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. రైతు పాస్ ఫోటో, పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంకు అకౌంట్ పుస్తకం, జాబ్ కార్డు జిరాక్స్ పత్రాలతో దరఖాస్తులు అందించాల్సి ఉంటుంది. స్వీకరించిన దరఖాస్తులను ఉద్యానశాఖ అధికారులు గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులకు నివేదిస్తారు. ఆ తర్వాత ఉపాధి హామీ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ఎస్టిమేషన్ రూపొందించి, మిగతా పనులు పూర్తి చేయిస్తారు.

సద్వినియోగం చేసుకోవాలి



జిల్లాకు సంబంధించి వివిధ రకాల పండ్ల తోటలు సాగు చేయించాలని ప్రభుత్వం నుంచి ఇప్పటికే ఆదేశాలు అందాయి. ఇందుకు అనుగుణంగా ఆసక్తి గల రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

– డాక్టర్ ఎ. సునందరెడ్డి, జిల్లా ఉద్యానశాఖ అధికారి

ప్రజాసేవలోనే తృప్తి

పాలమూరు చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి

కేశంపేట: తనను ప్రజాసేవ నుంచి ఎవ్వరు వేరు చేయలేరని, ప్రజల కోసం కష్టపడుతానని పాలమూరు చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్, బీజేపీ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో మండలంలోని పాపిరెడ్డి గూడ, నిర్దవెల్లి, శ్యాంరావుతండా, తొమ్మిదిరేకుల, లింగంధన, కాకునూర్ గ్రామాల్లోని 4వేల మంది మహిళలకు బీజేపీ మండల అధ్యక్షుడు పసుల నర్సింహయాదవ్‌తో కలిసి చీరలను పంపిణీ చేశారు. విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ట్రస్టు ద్వారా నియోజకవర్గంలో అన్ని వర్గాల నిరుపేదలకు అండగా ఉంటామన్నారు. సేవలకు రాజకీయాలకు ముడి పెట్టొద్దని ఆరోపించారు. నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో భవనం కృష్ణారెడ్డి, లింగయ్య, విఘ్నేష్, పర్వాతలు పాల్గొన్నారు.



వృద్ధురాలికి చీర అందజేస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

బీఆర్ఎస్ పథకాలే కాంగ్రెస్ ప్రకటన

- కొత్త సీసాలో పాత సారా అన్నట్లుగా ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్
- ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల: బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన 9ఏళ్లలోనే అన్ని రకాల అభివృద్ధి చేసిందని, కొత్తగా కాంగ్రెస్ పార్టీ చేసింది, చేసేది ఏమి లేదని ఎమ్మెల్యే కాలె యాదయ్య విమర్శించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కొత్త సీసాలో పాత సారా అన్నట్లుగా చేవెళ్లలో కాంగ్రెస్‌పార్టీ నిర్వహించిన సభలో ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అంశాలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రకటించిన అన్ని అంశాలు బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. కాంగ్రెస్‌పార్టీ మానిఫెస్టోలో పెట్టి అమలు చేస్తామని చెబుతున్న అంశాలను బీఆర్ఎస్ పార్టీ మానిఫెస్టోలో లేకుండానే అమలు చేస్తోందని వివరించారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తీసుకు వచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. దళితులకు దళితబంధు, కళ్యాణలక్ష్మి, పథకాలను అందజేస్తూ లక్షల మందికి కోట్ల రూపాయలు సాయం చేసిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేలా కేసీఆర్ పాలన సాగుతుందని చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ పాలించే రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లు ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల కోసమే ఈ ప్రయత్నాలు తప్ప ప్రజల కోసం కాదని చెప్పారు. ప్రజలకు వీళ్ల ఎన్ని మయమాటలు చెప్పినా నమ్మే పరిస్థితి లేదన్నారు. మూడొసారి సీఎం కేసీఆర్ అవుతారని, చేవెళ్ల ఎమ్మెల్యేగా కాలె యాదయ్యనే ఉంటారని దీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ ఎం. బాల్‌రాజ్, మార్కెట్‌కమిటీ చైర్మన్ ప్రశాంత్‌గౌడ్, సర్పంచ్ మల్లారెడ్డి, ఎంపీటీసీ సత్యనారాయణ చారి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కృష్ణ, వెంకటేశ్, ఫయాజ్, టీఆర్ఎస్‌వీ నాయకుడు రాఘవేందర్‌రెడ్డి, నాయకులు చింటూ, కె. ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్‌చారి, తదితరులు ఉన్నారు.



విలేకర్లుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, నాయకులు

నిరుపేదల సంక్షేమమే ధ్యేయం

ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

నందిగామ: నిరుపేదలను ఆదుకునే ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఆదివారం నందిగామలో సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు, సర్పంచ్ వెంకటిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హాజరయ్యారు. వికలాంగులకు ఇటీవల రూ.3016 నుంచి రూ.4016 వరకు పెంచిన పింఛన్ డబ్బులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. వృద్ధులకు , వికలాంగులకు, ఒంటరి మహిళలకు నెలవారీగా క్రమం తప్పకుండా పింఛన్లను అందిస్తూ ఆదుకుంటున్నామని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ గణేష్, ఉప సర్పంచ్ కుమార్ గౌడ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

షాద్‌నగర్: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ఆదివారం ఫరూఖ్‌నగర్ మండలంలోని నాగులపల్లి, జిల్లేడు చౌదరిగూడ మండలం ఇంద్రానగర్ గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ చేరారు. ఈ సందర్భంగా పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపడుతుందన్నారు. సీఎం కేసీఆర్ బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి, కులవృత్తుల ఆర్థికాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని వివరించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ గణేష్, నాయకులు పాల్గొన్నారు.



షాద్‌నగర్: ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు

ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు

కొందుర్గు: ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని తిరుమల దేవునిపల్లి నుంచి తంగెళ్లపల్లి బీటీ రోడ్డు నిర్మాణం పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే, కొందుర్గు జీఎం పటేల్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులతో పాటు, సీఎం ఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అలాగే కొందుర్గులో సిమెంట్‌రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి పేదలకు పెద్దన్నగా మారాడన్నారు. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కొందుర్గు ఎంపీపీ జంగయ్య, వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, జిల్లేడ్ చౌదరిగూడ జెడ్పీటీసీ స్వరూప, రెండు మండలాల తహసీల్దార్లు రమేష్‌కుమార్, విజయ్ కుమార్, ఎంపీడీఓలు ఆంజనేయులు, మహేష్‌బాబు, పీఏసీఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, సయ్యద్ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

యుద్ధ విద్యలతో ఆత్మరక్షణ



సర్టిఫికెట్లలను ప్రదానం చేస్తున్న మహేందర్‌రెడ్డి, చంద్రశేఖర్

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మహేందర్‌రెడ్డి

షాద్‌నగర్‌రూరల్: ఆపద సమయంలో మనల్ని మనం రక్షించుకునేందుకు యుద్ధ విద్యలు ఎంతో అవసరమని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యుడు చెంది మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం యాదవ్ బుడోకాన్ కరాటే క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే బ్లాక్ బెల్టు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహేందర్‌రెడ్డి, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సభ్యుడు చంద్రశేఖర్ హాజరై ప్రతిభ కనబచిన విద్యార్థులకు బ్లాక్ బెల్టు డిప్లొమా సర్టిఫికెట్లలను ప్రదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటుగా అన్ని రంగాలలో రాణించాలన్నా రు. ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయిలోనే యుద్ధ వి ద్యలను నేర్చుకోవాలని అన్నారు. ప్రధానంగా అమ్మాయిలు కరాటే , కుంగ్ ఫూ వంటి యుద్ధ విద్యలను తప్పనిసరిగా నేర్చుకోవాలని సూచించారు. అనంతరం కర్ణాటకలోని శిబమొగ్గలో నిర్వహించిన 4వ ఓపెన్ చాంపియన్ షిప్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు విష్ణు, ప్రతీక్‌రెడ్డి సాయిప్రియను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సాయినాథ్, ఉత్తేజ్, రామకృష్ణ, కార్తీక్, నరేందర్‌నాయక్, రాహుల్, వినయ్, గోపి, సాయిప్రియ, మౌనిక, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ బోర్డు సభ్యురాలికి శుభాకాంక్షలు

చేవెళ్ల: తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యురాలిగా ఎన్నికైన చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి సతీమణి గడ్డం సీతారెడ్డికి ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం చేవెళ్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి ఎంపీని, సీతారెడ్డిని సన్మానించి పూలబొకేలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ శుభాకాంక్షలు తెలిపిన వారిలో జెడ్పీటీసీ ఎం.మాలతి, మండలపార్టీ అధ్యక్షుడు ప్రభాకర్, ఎంపీపీ ఎం.విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ కె.శివప్రసాద్, ఎంపీటీసీల పోరం అధ్యక్షుడు బి. రవీందర్‌రెడ్డి, సర్పంచులు వెంకటేశంగుప్తా, జహంగీర్, భాను, యూత్ అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి, నాయకులు రాముగౌడ్, తిరుపతిరెడ్డి, రంగారెడ్డి, కృష్ణారెడ్డి, నరేందర్‌గౌడ్, రవీందర్, జంగయ్య, యాదయ్య, విజయ్ తదితరులు ఉన్నారు.



శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

షాద్‌నగర్: మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్‌వాడీలుగా అప్‌గ్రేడ్ చేయడంతో ఆదివారం అంగన్‌వాడీ టీచర్లు పట్టణంలోని చౌరస్తాలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తూ నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు. తద్వారా మినీ అంగన్‌వాడీ టీచర్లకు జీతాలు పెరుగుతాయన్నారు. అలాగే, ఆయాల పోస్టుల సంఖ్య పెరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ గణేష్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, శేఖర్, అంగన్‌వాడీ టీచర్లు శంకరమ్మ, హేమ, పద్మ, భాగ్య, లక్ష్మి, కొమురమ్మ, ప్రసన్న, పుష్ప పాల్గొన్నారు.

విశ్వ గురువుగా భారతదేశం

ప్రధాన వక్త సిద్ధ రమేష్



సమావేశంలో మాట్లాడుతున్న వక్త సిద్ధ రమేష్

శంకర్‌పల్లి: విశ్వ గురువుగా భారత దేశంగా కాబోతుందని ప్రధాన వక్తలు బందాడ శ్రీధర్ రెడ్డి, సిద్ధ రమేష్‌లు పేర్కొన్నారు. ఆదివారం శంకర్‌పల్లి డీఎంఆర్ గార్డెన్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో రక్షా బంధన్ కార్యక్రమం నిర్వమించారు. ఒకరికి ఒకరు రాఖీ కట్టుకొని స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పండుగను జరుపుకోవడంతో సమాజంలో దేశభక్తి ఐక్యత పెరుగుతుందన్నారు. రక్షా బంధన్ చరిత్ర, పూర్వకాలం రక్షా బంధన్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. సమాజంలో గల రుగ్మతలను మనం రూపుమాపడం వల్ల హిందూ సమాజం ఐక్యతను చాటి చెప్పాలను వివరించారు. కరోనా సమయంలో దాదాపు 54దేశాలకు కరోనా టీకా అందించిన చరిత్ర భారత దేశానికి ఉందని తెలిపారు. చంద్రయాన్-3 ద్వారా భారత్ అగ్రదేశాల సరసన నిలిచిందని, భారత్ బలమైన శక్తిగా ఎదుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు నాగిరెడ్డి, శ్రీపాల్, అచ్చిరెడ్డి, కనకయ్య, కాశీనాథ్, దండు రాఘవేందర్, మిర్యాల శ్రీనివాస్, సంపత్‌కుమార్, ఈశ్వరయ్య, ఉపాధ్యాయులు మల్లేశ, శ్రీనివాస్, కృష్ణయ్య, జంగయ్య, లక్ష్మారెడ్డి, హరిశంకర్, రాజేందర్ పాల్గొన్నారు.

నూతన నియామకం

మొయినాబాద్: కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడిగా మొయినాబాద్‌కు చెందిన చాకలి వినోద్‌కుమార్ నియమితులయ్యారు. ఆదివారం టీపీసీసీ సభ్యుడు షాబాద్ దర్శన్, మండల పార్టీ అధ్యక్షుడు మాణయ్య, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు గణేష్‌గౌడ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో ఓబీసీల ఐక్యత, పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాంరెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కేబుల్ రాజు, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్‌ముదిరాజ్, ఉపసర్పంచ్ రాజేష్‌గౌడ్ నాయకులు రమేష్, రవీందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రియాజుద్దీన్, ఉమర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

సీఐ ప్రతాప్‌లింగం

షాద్‌నగర్: సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని షాద్‌నగర్ పట్టణ సీఐ ప్రతాప్ లింగం పేర్కొన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని చటాన్‌పల్లి మూడవవార్డు కాలనీవాసులకు సీసీ కెమెరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. సమాజంలో నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ప్రధాన పాత్ర వహిస్తాయన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని అన్నారు. ఏదైనా ఘటన జరిగే దానికి సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అవుతాయని తెలిపారు. తద్వారా నేరస్థులను సులభంగా పట్టుకోవచ్చని చెప్పారు. కాలనీల్లో ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ పాండురంగారెడ్డి, నాయకులు అశోక్, మహేష్, శ్రీరాములు, శ్రీనివాస్‌రెడ్డి, మాధవరెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, శ్రీనివాస్, వెంకటేష్, మహేష్, శ్రీను, చెన్నకేశవులు, చెన్నయ్య, మహేష్, శ్రీకాంత్, శ్రీను, కృష్ణయ్య, రమేష్, కొండయ్య పాల్గొన్నారు.



కాలనీవాసులతో మాట్లాడుతున్న సీఐ

దేశానికి మోదీ నాయకత్వం అవసరం

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రకాష్

షాబాద్: దేశానికి ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వం అవసరమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంజర్ల ప్రకాష్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని తాళ్లపల్లి, నాగరగూడ గ్రామాల్లో 104వ మాన్‌కీ బాత్ కార్యక్రమంలో భాగంగా పల్లెపల్లెకు బీజేపీ ఇంటింటికి మీ కంజర్ల ప్రకాష్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రధాని లక్ష్యంతో ముందుకెళ్తున్నారని, భద్రత, ఆర్థికాభివృద్ధి, వ్యవసాయం, వాణిజ్యం, విద్య వంటి అన్ని రంగాల్లో దేశం మెరుగుపడుతుందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ అవినీతి, నియంత పాలన, ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని కోరారు. అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జంగారెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, కిసాన్‌మోర్చా కార్యదర్శి క్రిష్ణరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు కిరణ్, బీజేవైఎం స్వచ్ఛ భారత్ సెల్ కన్వీనర్ రాము, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మాణే య్య, నాయకులు మహేందర్, రవీందర్‌గౌడ్, నాయకులు ఉన్నారు.

ఎస్సీ కులధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలి

మాదాసి కురువ సంఘం అధ్యక్షుడు విఠలయ్య

షాద్‌నగర్: మాదాసి కురువలకు ప్రభుత్వం వెంటనే ఎస్సీ కులధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు సిందం విఠలయ్య డిమాండ్ చేశారు. ఆదివారం సంఘం ఫరూఖ్‌నగర్ గ్రామనూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విఠలయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎస్సీ కులధ్రువీకరణ పత్రాలు జారీ చేయకపోవడంతో తాము ఎంతో నష్టపోతున్నామన్నారు. విద్యా, ఉద్యోగ, రాజకీయ తదితర రంగాల్లో మాదాసిలు వెనుకబడి పోతున్నారని వాపోయారు. హక్కుల సాధన కోసం అందరూ కలిసి కట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఫరూఖ్‌నగర్ అధ్యక్షుడిగా భిక్షపతి, ఉపాధ్యక్షుడిగా నర్సింహ్మా, ప్రధాన కార్యదర్శిగా మహేష్, సంయుక్త కార్యదర్శిగా సురేష్, కోశాధికారిగా ఆనంద్, వెంకటేశ్, గౌరవాధ్యక్షుడిగా బీరప్ప, రాములు సభ్యులుగా రవి, మాసయ్య, గపాల్, రమేష్, శ్రీశైలం, రంజిత్, తదితరులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో వెంకటేష్, నర్సింహ్మా, బీరప్ప, రాజు, బండకుమార్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



నూతన కమిటీ సభ్యులతో సంఘం నాయకులు